# GOVERNMENT DEGREE COLLEGE

RAMPACHODAVARAM, ALLURI SEETHA RAMARAJU DISTRICT, A.P

(Affiliated to Adikavi Nannaya University) Accredited by NAAC with " B " Grade

# DEPARTMENT OF PHYSICAL EDUCATION

# ACHIEVEMENTS 2024-2025

**The following students of our college represented Adikavi Nannaya University, Rajamahendravaram, during academic year 2024-2025.**

| S.NO | NAME OF THE STUDENT | YEAR & COURSE | DATE OF EVENT | EVENT | MEDAL / PARTICIPATION | VENUE |
|---|---|---|---|---|---|---|
| 01 | B. RAHUL | III – B.Sc (B.Z.F) | 10/11 /2024 | JUDO | GOLD MEDAL (INTER COLLEGIATE) | DRG GOVT.DEGREE COLLEGE, THADEPALLIGUDEM |
| 02 | B. RAHUL | III – B.Sc (B.Z.F) | 27/11/2024 | JUDO | PARTICIPATED SOUTH WEST ZONE INTER UNIVERSITY | L.N.C.T UNIVERSITY, BHOPAL, M.P |
| 03 | B. RAHUL | III – B.Sc (B.Z.F) | 15/12/2024 | JUDO | GOLD MEDAL (JUDO SENIOR MEET DISTRICT LEVEL) | JUNIOR COLLEGE, JAGGAMPETA |
| 04 | B. RAHUL | III – B.Sc (B.Z.F) | 27/12/2024 | JUDO | GOLD MEDAL (JUDO SENIOR MEET STATE LEVEL) | ACHARYA NAGARJUNA UNIVERSITY, GUNTUR, A.P |
| 05 | B. RAHUL | III – B.Sc (B.Z.F) | 27/12/2024 | JUDO | SELECTED FOR SENIOR NATIONAL LEVEL | - |
| 06 | B. JEEVAN KUMAR | I – B.Sc (BOTANY) | 13/12/2024 | SPEED WALKRACE | GOLD MEDAL (INTER COLLEGIATE) | ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM. |
| 07 | U. BHEEMAYYA | III – B.A (H.E.P) | 13/12/2024 | SPEED WALKRACE | SILVER MEDAL (INTER COLLEGIATE) | ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM. |
| 08 | K. RAJENDRA PRASAD REDDY | I – B.COM (C.A) | 13/12/2024 | 10 K.M RUN | BRONZE MEDAL (INTER COLLEGIATE) | ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 09 | A. UDAY KIRAN REDDY | I – B.Sc (CHEMISTRY) | 13/12/2024 | 5 K.M RUN | SILVER MEDAL (INTER COLLEGIATE) | ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM. |
| 10 | K. LALITH | II – B.Sc (CHEMISTRY) | 13/12/2024 | 200 M RUN | BRONZE MEDAL (INTER COLLEGIATE) | ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM. |
| 11 | K. JOHN REDDY | III – B.A (H.E.P) | 13/12/2024 | 800 M RUN | BRONZE MEDAL (INTER COLLEGIATE) | ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM. |
| 12 | T. RAVI KUMAR DORA (CAPTIN)<br>P. CHARAN<br>U. BHEEMAIAH<br>M. PRAVEEN<br>Y. PRATHAP REDDY<br>P. SIVA PRASAD<br>K. SURYA PRABHAKAR REDDY<br>P. RAMU<br>M. DURGA RAO<br>M. RAMU<br>A. UDAY KIRAN<br>M.SRINU<br>K. ARJUN<br>M. PRASANTH REDDY<br>G. SIVA | ALL (I, II & III YEAR) | 21/12/2024 | KHO – KHO MEN | 3RD PLAE INTER COLLEGIATE | SIR C.R. REDDY COLLEGE, ELURU |
| 13 | T. RAVI KUMAR DORA | III – B.A (H.E.P) | 26/12/2024 | KHO – KHO MEN | PARTICIPATED ALL INDIA INTER UNIVERSITY | CENTRAL UNIVERSITY, TAMIL NADU |
| 14 | L. JYOTHI LAKSHMI | I – B.Sc (CHEMISTRY) | 07/01/2025 | VOLLEY BALL WOMEN | PARTICIPATED ALL INDIA INTER UNIVERSITY | JEPPIAAAR UNIVERSITY, CHENNAI |

# Government Degree College, Rampachodavaram

East Godavari District, Andhra Pradesh

Affiliated to Adikavi Nannaya University




# ACHIEVEMENTS 2024-2025

# JUDO

**10-11-2024**

Adikavi Nannaya University Rajamahendravaram conducted university inter IC & IU JUDO Selections on 10 -11-2024 is being held at D.R.Government College, Eluru. Our college student B.Rahul IIIrd B.Sc (B.Z.F) got Gold Medal & Selected as Judo Adikavi Nannaya University Team. South West Zone Inter University held at LNCT University, Bhopal on 27th to 30th November 2024.



## జాతీయ స్థాయి జూడో పోటీలకు డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక

రంపచోడవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి బి. రాహుల్ జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వసుధ తెలిపారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ నిర్వహించిన పోటీల్లో రాహుల్ గోల్డ్ మెడల్ సాధించినట్టు చెప్పారు. ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లో జరగనున్న ఆల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీ జూడో పోటీల్లో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ తరపున ప్రాతినిధ్యం వహిస్తాడని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రాహుల్‌ను ప్రిన్సిపాల్ వసుధ, వైస్ ప్రిన్సిపాల్ డి.రవికుమార్, పీడీ కె. ప్రభాకర్, అధ్యాపకులు అభినందించారు.

రాహుల్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు







**D.R.G. Government Degree College, Eluru.**







**LNCT University, Bhopal on $27^{th}$ to $30^{th}$ November 2024**

# ATHLETICS

**13th & 14th -12-2024**

Adikavi Nannaya University Rajamahendravaram conducted university inter IC & IU ATHLETICS Selections on 13th & 14th -12-2024 is being held at AKNU, Rajahmundry. Our college students got **Gold Medal – 01, Silver Medals – 02, Bronze Medals – 03.**

**<u>Speed Walk Race</u>**

***Gold Medal*: B. Jeevan Kumar (1st B.Sc Botany)**

***Silver Medal*: U. Bheemayya (3rd B.A H.E.P)**

**<u>10 KM Men</u>**

***Bronze Medal*: K. Rajendra Prasad Reddy (1st B.Com)**

**<u>5 KM Men</u>**

***Silver Medal*: A. Uday Kiran Reddy (1st B.Sc Chemistry)**

**<u>200 M Women</u>**

***Bronze Medal*: K. Lalitha (2nd B.Sc Chemistry)**

**<u>800 M Men</u>**

***Bronze Medal*: K. John Reddy (3rd B.A H.E.P)**






వార్త

17 Dec 2024 - Page 11

# గోల్డ్ మెడల్ సాధించిన డిగ్రీ కాలేజీ విద్యార్థులు

రంపచోడవరం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విభాగం నుంచి ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీయేట్ అథ్లెటిక్స్ టోర్న మెంట్లో భాగంగా స్పీడ్ వాక్ రేస్‌లో బి.జీవన్ కుమార్ గోల్డ్ మెడల్, యు. భీమయ్య సిల్వర్ మెడల్, 10 కి.మీ రన్నింగ్ రేస్‌లో బ్రాంజ్ మెడల్ కె.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, 5 కి.మీ రేస్‌లో సిల్వర్ మెడల్ ఎ.ఉదయ్ కిరణ్ రెడ్డి, 800 మీ., పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ కె.జాన్ రెడ్డి మరియు 200 మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ కె.లలిత కైవసం చేసుకున్నారు. మెడల్స్ సాధించిన వారిని ప్రిన్సిపాల్ డా.కె.వసుధ, వైస్ ప్రిన్సిపాల్ కె.జి.వెంకటేష్, సీనియర్ అధ్యాపకులు యస్.ఆర్.బి.చక్రవర్తి, ఫిజికల్ డైరెక్టర్ కె.ప్రభాకర్ రావు అభినం దించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఈనాడు
epaper.eenadu.net

# క్రీడల్లో రంప డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ వసుధ, అధ్యాపకులు

రంపచోడవరం, న్యూస్‌టుడే : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగిన క్రీడా పోటీల్లో రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ చాటారు. అంతర కళాశాలల అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో భాగంగా స్పీడ్‌వాక్‌లో బి. జీవన్‌కుమార్ స్వర్ణం, యు.భీమయ్య రజతం., పది కిలోమీటర్ల పోటీలో కె. రాజేంద్రప్రసాద్‌రెడ్డి రజతం, ఐదు కిలోమీటర్ల పోటీలో ఉదయ్‌కిరణ్‌రెడ్డి రజతం, 800 మీటర్ల పరుగు పందెంలో జాన్‌రెడ్డి, 200 మీటర్ల పరుగు పందెంలో లలిత కాంస్య పతకాలను కైవసం చేసుకొన్నారు. వీరిని సోమవారం కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టరు వసుధ, వైస్ ప్రిన్సిపల్ వెంకటేష్ అధ్యర్యంలో సన్మానించారు. మరిన్ని పోటీల్లో సత్తాచాటి కళాశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చక్రవర్తి, వ్యాయామ అధ్యాపకుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

Date : 17/12/2024 EditionName : ANDHRA PRADESH( ALLURI SEETARAMARAJU ) PageNo : 01



# VOLLEY BALL – WOMEN

**19th & 20th -12-2024**

Adikavi Nannaya University Rajamahendravaram conducted university inter IC & IU Volley Ball Women Selections on 19th & 20th -12-2024 is being held at Sir C.R.Reddy College for women, Eluru. All India Inter University held at Jeppiaar University, Tamil Nadu, on 07th to 11th January 2025.

L. Jyothi Lakshmi –Ist B.Sc (Chemistry) Selected as University Player.








## రంప: ఇంటర్ యూనివర్శిటీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఆదికవి నన్నయ యూనివర్శిటీ రాజమహేంద్రవరం వారు సీర్ రెడ్డి కాలేజీ ఏలూరులో నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ ఖోఖో, వాలీబాల్ పోటీల్లో రంపచోడవరం డిగ్రీ కాలేజీ విద్యార్థులు టి.రవికుమార్, ఎల్.జ్యోతి లక్ష్మి ప్రతిభను కనబర్చిన యూనివర్సిటీ టీంలో స్థానం సంపాదించారు. ఈనెల 26న సెంట్రల్ యూనివర్సిటీ తమిళనాడులో రవికుమార్, జనవరి 7న జెప్పియర్ యూనివర్సిటీ చెన్నైలో లక్ష్మి ఆడనున్నారని ప్రిన్సిపల్ వసుధ తెలిపారు.



# KHO-KHO – MEN

**21st-12-2024**

Adikavi Nannaya University Rajamahendravaram conducted university Selections in KHO-KHO on 21st-11-2023 being held at Sir C.R.Reddy Degree College, Eluru. Our College Team got **3rd Place** & **T.Ravi Kumar** Selected as KHO-KHO Adikavi Nannaya University Team. All India Inter University held at Central University of Tamil Nadu, Thiruvarur on 26th to 30th December 2024.








ఈనాడు
epaper.eenadu.net
7

## క్రీడల్లో రంపచోడవరం విద్యార్థుల ప్రతిభ

**రంపచోడవరం, న్యూస్‌టుడే:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థి రవికుమార్ ఖోఖోలో.. వాలీబాల్ జట్టులో మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థిని జ్యోతిలక్ష్మి సత్తా చాటారు. వీరిద్దరూ తమిళనాడు రాష్ట్రంలోని తిరుప్పూరులో ఈనెల 26 నుంచి 30 వరకు జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొననున్నారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు వసుధ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన క్రీడాకారులను ప్రిన్సిపల్‌తోపాటు వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, అధ్యాపకులు చక్ర వర్తి, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకరరావు అభి నందించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో అధ్యాపకులు

Date : 23/12/2024 EditionName : ANDHRA PRADESH( ALLURI SEETARAMARAJU ) PageNo : 01

# ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంటుకు డిగ్రీ విద్యార్థులు




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విభాగం నుంచి ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీయేట్ ఖో-ఖో మెన్ టోర్నమెంట్లో భాగంగా 3వ బహుమతి కైవశం చేసుకున్నారు. టి.రవికుమార్ 3వ సంవత్సరం విద్యార్థి ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఖో-ఖో మెన్ టీమ్‌లో స్థానం సంపాదించాడు. యూనివర్సిటీ టీమ్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు, తిరువూరు, చెన్నై లో డిసెంబర్ 26 నుండి 30 వరకు ఈ టీమ్ ఆడనుంది. అలాగే ఆదికవి నన్నయ యూనివర్సిటీ మహిళా వాలీబాల్ టీమ్‌కి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని ఎల్.జ్యోతిలక్ష్మి ఎంపికైయ్యారు. ఈ టీమ్ జనవరి 7 నుండి 11 వరకు జెప్పియార్ యూనివర్సిటీ, చెన్నైలో ఆడనుంది. ఈ రెండు ఆటలు సి.ఆర్.రెడ్డి కాలేజ్, ఏలూరులో నిర్వహించడం జరిగింది. క్రీడల్లో ప్రతిభ కనపరిచిన వారిని ప్రిన్సిపాల్ డా.కె.వసుధ, వైస్ ప్రిన్సిపాల్ డి. రవి కుమార్, సీనియర్ అధ్యాపకులు యస్.ఆర్.బి. చక్రవర్తి, ఫిజికల్ డైరెక్టర్ కె.ప్రభాకర్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వివిధ ఆటల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీవిద్యార్థులను అభినందించారు.



# పరిస్థితులు ప్రతికూలం.. ప్రతిభ పుష్కలం

**జాతీయ స్థాయికి రంప విద్యార్థుల ఎంపిక**

రంపచోడవరం, చింతూరు, న్యూస్‌టుడే

క్రీడల్లో శిక్షణ పొందాలంటే మన్యంలోని గ్రామాల్లో అనువైన పరిస్థితులు ఉండవు. నిరుపేద కుటుంబాలు కావడంతో పోషకాహారానికి దూరమే. శిక్షకులు అందుబాటులో ఉండరు. వాతావరణం అనుకూలించదు. ఇటువంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గురు విద్యార్థులు క్రీడల్లో జాతీయస్థాయిలో ప్రతిభ చూపుతున్నారు. మారుమూల ప్రాంతాల నుంచి కళాశాలకు రావాలంటేనే సరైన రవాణా సౌకర్యాలు ఉండవు. అయినా వీరంతా కళాశాలలో వ్యాయమ అధ్యాపకుడి ప్రోత్సాహంతో ఆటల్లో సాధన చేశారు. చదువులో ప్రతిభ చూపుతూనే క్రీడల్లో జాతీయస్థాయికి ఎంపికయ్యారు.

అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీల్లో జట్టుతో కలిసి బంగారుపతకంతోపాటు కప్ అందుకుంటున్న రవికుమార్

◆ గంగవరం మండలం బర్రిమామిడికి చెందిన డిగ్రీ విద్యార్థి రవికుమార్ గత ఏడాది ఆగస్టులో ఏలూరు సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చాటాడు. గత ఏడాది డిసెంబరు 26 నుంచి 30వ తేదీ వరకు తమిళనాడులోని సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడల్లో పాల్గొని విజయం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. తాజాగా ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో జరిగే క్రీడలకు ఎంపికయ్యాడు.

◆ రంపచోడవరం మండలం రంప గ్రామానికి చెందిన రాహుల్ చదువుతోపాటు క్రీడలలో రాణిస్తున్నారు. గతేడాది రాజమహేంద్రవరంలో జరిగిన అంతర్ కళాశాలల జూడో పోటీల్లో ప్రతిభ కనబర్చి బంగారుపతకాన్ని సాధించాడు. రాష్ట్రస్థాయిలో గుంటూరులో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో ప్రతిభచూపించి బంగారుపతకాన్ని సాధించడంతోపాటు త్వరలో భోపాల్ ఎల్ఎన్‌సీటీ యూనివర్సిటీలో నిర్వహించనున్న జాతీయస్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు.

రాహుల్

◆ వై.రామవరం మండలం లోతట్టు ప్రాంతాలైన లచ్చవలస గ్రామానికి చెందిన విద్యార్థిని జ్యోతిలక్ష్మి వాలీబాల్ క్రీడలో గతేడాది ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల పోటీల్లో ప్రతిభ చూపింది. అక్కడి నుంచి అంతర్ విశ్వవిద్యాలయాల జట్టుకు ఎంపికైంది. ఈ నెల 7నుంచి 11వరకు చెన్నైలోని జెప్పియార్ యూనివర్సిటీలో నిర్వహించనున్న అంతర్ కళాశాలల జాతీయ స్థాయి పోటీలకు హాజరుకానుంది.

ప్రతిభ పుష్కలంగా ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇస్తే మరిన్ని పతకాలను తీసుకొచ్చే అవకాశం ఉంది. యూనివర్సిటీ స్థాయిలో సత్తాచాటిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయమ అధ్యాపకుడు ప్రభాకర్‌ను ప్రిన్సిపల్ డాక్టరు వసుధ అభినందించారు.

